రాగం :

తాళం :

రచన : సత్యవాడ సోదరీమణులు

సంగీతం :

గానం :

# 118. చిన్ని చిన్ని పాపలమయ్యా

ప॥ చిన్ని చిన్ని పాపలమయ్యా శివ శివ మహదేవా

నిన్ను కొలువగా వచ్చామయ్యా దరిశన మిడ రావా ॥చిన్ని చిన్ని॥

చ॥1 తెల్లవారకనే నిద్దురలేచి - చలి చలి అనకనే స్నానము చేసి

చెట్టపట్టాలు పట్టామయ్యా - జట్లు జట్లుగా కూడామయ్యా

శివశివ మహదేవ దరిశన మిడ రావా ॥చిన్ని చిన్ని॥

చ॥2 బుల్లి బుల్లి పిల్లలమంతా - నిన్ను గాంచ వచ్చాము

పత్రి పూజ నీకెంతో ప్రియమని - బిల్వపత్రాలు తెచ్చాము

అల్లరి ఆటలు మరిచాము - నీ గుడి ముంగిట నిలిచాము ॥చిన్ని చిన్ని॥